## సెలవురోజు ఆ ఉద్యోగి సినిమా సరదా ఎలా తీరింది?


# సుబ్బారావు సినిమాగోల

జి.ఎస్. భూషణ్ రావు కథ

ధణేల్మన్న గిన్నెల శబ్దానికి ఉలిక్కిపడి కళ్లు తెరిచేడు సుబ్బారావు. బయట ఎండ మండిపోతూ కనిపించింది. ''అయ్యబాబోయ్ ఆఫీసుకు లేటయ్యేటట్టుంది. మళ్లీ ఆఫీసరు వెధవతో తిట్లు తినాలి'' అనుకుంటూ మంచం దిగబోయేడు. అంతలోనే ఆ రోజు ఆదివారమనే విషయం గుర్తొచ్చి 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుని మళ్లీ మంచంమీద ఒరిగేడు. 'ఈరోజంతా ఖాళీనే. ఏం చేయాలబ్బా' అని ఆలోచించేడు. హాయిగా ఇంట్లో కూర్చుని టి.వి. చూస్తే పోలా అనుకున్నాడు. కానీ హైదరాబాద్ దూరదర్శన్ తెలుగు ప్రసారాలు గుర్తొచ్చి 'ఎయిడ్స్' కన్ఫాం అయిన పేషంట్లా గజగజా వణికిపోయేడు. ఎట్టి పరిస్థితుల్లోనూ దూరదర్శన్ పాలపడొద్దని గట్టిగా నిశ్చయించుకున్నాడు. పోనీ ఏ ఫ్రెండింటికో పెళ్లి కబుర్లు చెప్పుకుంటేనో? ''ఆదివారం వచ్చిందంటే చాలు వెధవ సంత. ఎవడో ఒకడు దిగబడతాడు'' అని బాహాటంగానే రుసరుసలాడే స్నేహితుల భార్యలు గుర్తుకురాగానే ఆ అభిప్రాయాన్ని మార్చుకున్నాడు.

మరేం చేయాలబ్బా? అని ఆలోచిస్తున్న సుబ్బారావుకు హఠాత్తుగా ఆఫీసులో అటెండర్ యాకూబ్ ఎవరితోనో అంటున్న మాటలు గుర్తొచ్చాయి. ''మొన్ననే రిలీజయ్యింది భాయ్. 'చిన్న కృష్ణ' హీరో. ఏం జబర్దస్తుగున్నది సిన్మా. హీరోయిన్ది బొంబాయిట. ఆ పోరికి గుడ్డలే ఎయ్యలే డైరెక్టరు. మస్తుగున్నది పోరి. అన్నీ డబల్మీనింగ్ డైలాగులే. మస్తు మజా వచ్చింది. మళ్లోసారి జూడాలె'' అంటూ ఆ సినిమాగురించి తెగ పొగిడేస్తున్నాడు.

పోనీ ఆ సినిమాకు వెళితేనో. సినిమా చూసికూడా చాలా రోజులవుతోంది అనుకుంటూ



హుషారుగా మంచం దిగేడు.

పెరట్లో సుబ్బారావు భార్య మంగతాయారు ఆ రోజు పనికి ఎగనామం పెట్టిన పనిమనిషిని శాపనార్థాలు పెడుతూ ఆ కోపాన్ని గిన్నెలమీద చూపిస్తూ వాటిని బరబరా తోముతోంది. సెలవురోజు కాబట్టి పిల్ల వెధవలింకా మంచాలు దిగలేదు. రోజువారీ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునేసరికి మధ్యాహ్నం ఒకటిన్నర అయింది.

మాట్నీ షో టైం అయిపోయింది. ఫస్టుషోకు వెళ్లాలి అనుకుంటూ మెల్లిగా బీరువాలో వున్న ఇస్త్రీ బట్టల్ని బయటకు తీశాడు.

''ఏమండోయ్యండలో ఎక్కడికో బయలుదేరుతున్నారు. సెలవురోజైనా ఇంటిపట్టున వుండకూడదా'' అంది మంగతాయారు.

''ఓ స్నేహితుడ్ని కలవాలి. అట్నుంచి అటే ఫస్టుషో సినిమాకు వెళతాం'' అన్నాడు సుబ్బారావు ప్యాంటు తొడుక్కుంటూ.

''సినిమాకా? మేంకూడా వస్తామండీ. చాలా రోజులయ్యింది మనం సినిమా చూసి'' ఆశగా అడిగింది మంగతాయారు.

సర్లే. ఆ సిన్మా మొన్ననే రిలీజయిందిట. జనం కొట్టుకు చస్తున్నారు. మన అందరికీ అంటే టిక్కెట్లు దొరకవు. అయినా ఇవాళ టీవీలో సినిమా వుందిగా. ఇంట్లో కూర్చుని చూడండి'' అన్నాడు సుబ్బారావు షర్టు వేసకుంటూ. అంతేలెండి. మిమ్మల్ని కట్టుకున్న పాపానికి నాకు టి.వి. ప్రోగ్రాములే గతి మరి. మిమ్మల్ని అని ఏం లాభం. నాకు ఈ సంబంధం ఖాయం చేశాడే ఆ శాస్త్రిగాడ్ని అనాలి. నా ఉసురే తాకింది వాడికి. పక్షవాతంతో మంచంపట్టి తీసుకుంటున్నాడు'' అంటూ ఓ పక్క శాస్త్రిని శపిస్తూనే ముక్కు బుర్రున చీదింది మంగతాయారు. ఆమెతో పెట్టుంటే సాయంత్రం అయినా ఆ పంచాయితీ ఎటూ తెగదని సుబ్బారావుకు అనుభవపూర్వకంగా తెలుసు కాబట్టి మరేం మాట్లాడకుండా బయటకు నడవబోయాడు.

''ఇంతకూ ఏం సినిమా నాన్నా'' అడిగాడు అప్పుడే అక్కడికొచ్చిన సుబ్బారావు చిన్నకొడుకు.వాడికి పదేళ్లు.

ఆ సినిమాపేరు చెప్పడం ఇబ్బందిగా అనిపించి ''అదేదో వుందిరా. గుర్తుకు రావడంలేదు'' అన్నాడు సుబ్బారావు.

''పోటుగాడు... దానికేనా?'' ఆరాగా అడిగాడు వాడు.

''అవుననుకుంటా'' అని మరోమాటకు అవకాశం ఇవ్వకుండా బయటకు నడిచేడు సుబ్బారావు.

''సర్లే మీకు టిక్కెట్లు ఎక్కడ దొరుకుతాయి'' అని సుబ్బారావుతో అని-

''నువ్వు బాధపడకు మమ్మీ. వీళ్లకు టిక్కెట్లు దొరకవు.'' అని తల్లికి ధైర్యం చెప్పాడు వాడు.

''అలాగే కావాలి. మీ నాన్నకు టిక్కెట్టు దొరక్కపోతే నీకు ఐదు రూపాయలిస్తానురా చిన్నా'' అంటున్న మంగతాయారు మాటలు సుబ్బారావుకు లీలగా వినిపించేయి.

కొత్తగా రిలీజైన సినిమా పైగా సెలవురోజు కాబట్టి జనం ఎక్కువగా వుంటారు ఎందుకైనా మంచిదని ఆరుగంటలకు ఫస్టుషో అయితే మూడింటికే థియేటర్‌కు చేరుకున్నాడు సుబ్బారావు. అప్పటికే ఓ నలభైమంది క్యూలో నిల్చుని వున్నారు. వాళ్లందరి వెనుక నిలబడితే టిక్కెట్టు దొరుకుతుందో లేదో అని లైన్లో వున్న వాళ్లందరి ముఖాలు ఓసారి జైలు అధికారి ఖైదీల్ని తనిఖీ చేసినట్టు చేసిన సుబ్బారావుకు తెలిసినవాళ్లెవరూ కనిపించలేదు. లైన్లో నిల్చున్న మొదటి ఐదుగురి వెనుక కాస్త జాగా ఖాళీగా కనిపించి మెల్లగా వెళ్లి అందులో ఇరుక్కుని నిలబడ్డాడు. కానీ వెనుక ఉన్న గళ్ల షర్టువాడు తనను షాట్‌పుట్‌లా విసిరేసే ప్రయత్నంలో వున్నాడని పసికట్టి ''ఏమండీ. బావున్నారా?'' అంటూ ఎంతో ఆప్యాయంగా వాడిని పలకరించేడు. గళ్లషర్టువాడు తెల్ల ముఖం వేశాడు. సుబ్బారావును గుర్తుపట్టనందుకు కొంచెం సిగ్గుపడ్డాడుకూడా. అయినా తేరుకుని ''ఆ ఆ బావున్నామండీ. ఎప్పుడు

వచ్చేరు సిటీకి?'' అని అడిగేడు.

ఈసారి తెల్లముఖం వేయడం సుబ్బారావు వంతయ్యింది. సుబ్బారావు పుట్టిందీ, పెరిగిందీ అక్కడే. వీడేమో ఎప్పుడు వచ్చారు సిటీకి అని అడుగుతున్నాడు. ఆలస్యం చేస్తే కొంపలంటుకుంటాయని ''మొన్ననే వచ్చానండీ. ఇంట్లో అంతా కులాసానా'' అని చిరునవ్వుతో అడిగేడు సుబ్బారావు.

తన కుటుంబానికి పరిచయస్థుడే అనిపించింది గళ్ల షర్టువాడికి సుబ్బారావు వాలకం చూస్తే. అందుకే ''అంతా కులాసేనండీ'' అని బదులిచ్చి సర్దుకుని నిలబడ్డాడు.

'హమ్మయ్య' గండం గడిచిందని సుబ్బారావు ఊపిరి పీల్చుకునేంతలో ''లాగేయండి బయటకు, నికాలో సాలేకు'' అన్న కేకలు వినిపించి ఉలిక్కిపడి వెనక్కు తిరిగేడు. ఓ నలుగురైదుగురు తనవేపే రావడం కనిపించి పై ప్రాణాలు పైనే పోయాయి సుబ్బారావుకు.


వచ్చినవాళ్లలో ఎర్ర టీషర్టు వేసుకున్నవాడు సుబ్బారావు వంక గుర్రుగా చూస్తూ ''లైన్లో నిలబడ్డోళ్లంతా పాగల్‌గాండ్లు అనుకుంటున్నావా? ఇప్పుడొచ్చి ముందట జొరబడ్డవు-ఛల్ బయట నడు'' అన్నాడు.

''అరె! నేను ముందే వచ్చాను. కావాలం ఈయన్ని అడగండి'' అంటూ అప్పుడే పరిచయ చేసుకున్న గళ్ల షర్టు వాడ్ని చూపించేడు సుబ్బారా

''ఆ ఆ మావాడే వండనీయండి'' అన్నా గళ్ల షర్టువాడు నంగి నంగిగా.

''అయ్యితే నువ్వు బయటకు నడువ్'' అన్నా ఎర్ర టీషర్టువాడు. అంతే! నాకెందుకొచ్చిన గొడ అనుకున్నాడో ఏమో మళ్లీ వాళ్లవైపే చూడకుం ఎటో చూస్తుండిపోయాడు గళ్లషర్టువాడు.

ఎర్రటీషర్టువాడి మొహంమీద కత్తిగాట చూడగానే వాడితో పెట్టుకుంటే క్షేమం కాద తోచింది సుబ్బారావుకు. వాడివంక కొరకొర చూస్తూ లైన్లోంచి బయటకు వచ్చేడు. వాడు మీస మెలేస్తూ వెళ్లి మళ్లీ లైన్లో నించున్నాడు. వెనక్కు చూసిన సుబ్బారావుకు గుండె ఆగినంత పనయ్యింది. ఇదివరకటికంటే రెట్టింపు అయ్యింది క్యూ. తప్పుతుందా అనుకుంటూ వెళ్లి అందరికంటే వెనక నించున్నాడు. ఇంతలో 'నమస్కారం సుబ్బారావుగారూ!'' అన్న మాటలు



...పించి ఉలిక్కిపడి లైన్లోకి చూసిన సుబ్బారావుకు ...ఆఫీసులోనే మరో సెక్షన్లో పనిచేసే గుర్నాథం ...పించేడు.

''వీడి దుంపతెగ. వీడెప్పుడు తగలడ్డాడు? ...న్లోంచి బయటకు లాగడం చూసినట్టున్నాడు ...ధవ. అందుకే పిల్చి మరీ నమస్కారం ...డుతున్నాడు. పైగా ఆ వంకర నవ్వొకటి'' అని ...ట్టుకుంటూనే పైకి మాత్రం ప్రతినమస్కారం ...సేడు.

గంట గడిచింది. నిల్చుని నిల్చుని కాళ్లు ...క్కుపోతున్నాయి. టిక్కెట్లిచ్చే జాడ ...నిపించడంలేదు. పైగ ఎండొకటి. ఏం కష్టం వచ్చి ...డిందిరా బాబూ అని సుబ్బారావు తనలో తానే ...ణుక్కుంటున్నంతలో -

''ఇప్పుడే వస్తానండీ'' అన్నాడు సుబ్బారావు ముందు నిల్చున్న వ్యక్తి.

''వెళ్లేవాడు వెళ్లక నా పర్మిషన్ ఎందుకో అని సుబ్బారావు ఆశ్చర్యపోయాడు.

ఆయన చెప్పులు అక్కడే వదిలేసి వెళ్లడం చూసిన సుబ్బారావు ''ఏమండోయ్ చెప్పులు మర్చిపోయారు'' అని కేకేశాడు.

అతను నిర్లక్ష్యంగా ఓ చూపు విసిరి ''చెప్పడం మర్చాను. కొంచెం చెప్పులు చూస్తుండండి. ఇప్పుడే వస్తాను'' అన్నాడు.

నాకీ చౌకీదారు పనేమిట్రా బాబూ అనుకుని ''వేసుకు వెళ్లరాదూ. కాళ్లు కాలుతున్నాయి'' అన్నాడు సుబ్బారావు.

''పరవాలేదులెండి. అవి లైన్లో వుంటే నేనున్నట్టేకదా? కాస్త ఓ చూపేయండి. ఇప్పుడే వస్తాను'' అని బరబరా బయటకు నడిచేడు.

పది నిమిషాలు గడిచాయి. హఠాత్తుగా సుబ్బారావుకు భయం పట్టుకుంది. చెప్పులు వదలి వెళ్లినవాడి ముఖం తనకు గుర్తులేదు. వేరే ఎవడో వచ్చి ఆ చెప్పులు కాస్త వేసుకెళ్తే అసలు ఆసామీ వచ్చి తనతో కుస్తీ పట్టడుకదా అని మదనపడి పోయినంతలో ఒకతనువచ్చి ఆ చెప్పులు తొడుక్కుని సుబ్బారావు ముందు నిలబడ్డాడు. సుబ్బారావు 'చెప్పులు వదిలి వెళ్లింది మీరేనా' అని ఆయన్ని అడుగుదాం అనుకున్నాడుకానీ తనకి దృష్టిదోషం అనుకుంటాడేమోనని ఫీలయిపోయాడు.

మరి చెప్పుల తాలూకు అసలు ఆసామీ అతనేనా కాదా అని కనిపెట్టడం ఎలా? అని ఆలోచిస్తున్న సుబ్బారావుకు ఇంతకు ముందు నిల్చున్న వ్యక్తి టోపీ పెట్టుకుని వుండడం గుర్తొచ్చింది. ఇప్పుడు నిల్చున్నతనికి టోపీ లేదు. తీసి జేబులో పెట్టుకున్నాడో ఏమో. టోపీ వుంటే ఖచ్చితంగా అతను చెప్పుల తాలూకు అసలు వ్యక్తి అన్నమాట. అతని దగ్గర టోపీ వుందో లేదో ఎలా కనిపెట్టడం అని ఆలోచిస్తున్న సుబ్బారావుకు హఠాత్తుగా మెదడులో ఓ మెరుపు మెరిసింది.

''అబ్బ ఎండ మండిపోతోంది. తల నేడెక్కిపోయింది'' అన్నాడు. అలా అంటే అతను టోపీ గుర్తొచ్చి తీసి పెట్టుకుంటాడని సుబ్బారావు ప్లాను. కానీ అతనిలో కదలికే కనిపించలేదు.

''టోపీ తెచ్చుకున్నా బావుండేది. ఈ ఎండలో టోపీ ఉన్నవాళ్ల పని హాయి'' అంటూ మరో బాణం విసిరేడు. అప్పటికీ అతను కదల్లేదు. పైగా వెనక్కి తిరిగి ''ఇక్కడ టిక్కెట్లు దొరికేలా లేవు. మరో సినిమాకు వెళితేసరి' అని బరబరా బయటకు నడిచేడు. సుబ్బారావు అనుమానం అనుమానంగానే మిగిలిపోయింది. ఎవరు తనవేపు వస్తున్నట్టు కనిపించినా చెప్పుల అసలు ఆసామీ కావచ్చుని అదిరిపోసాగాడు.

ఓ అరగంట గడిచింది. టిక్కెట్లు ఇచ్చే బెల్ మోగింది. అంతలోనే లైన్లో తోపులాట మొదలయ్యింది. ఎవడికి వాడే తన ముందున్నవాడ్ని

శత్రువును చూసినట్టు చూడసాగేరు. వెనుకనుంచి ముందునుంచి జరిగిన తోపులాటకు అప్పుడే వేసుకున్న సుబ్బారావు డ్రస్సు నాలుగు గంటలు సిటీబస్సులో ప్రయాణం చేసినవాడి డ్రెస్సులా మారిపోయింది.

ఓ అరగంట కూడా గడవకముందే ''టిక్కెట్లు అయిపోయాయ్'' అంటూ అరిచారెవరో. అంతే జనమంతా చెల్లాచెదరైపోయారు. ఉసూరుమనిపించింది సుబ్బారావుకు.

''ఇన్ని బాధలుపడ్డా టిక్కెట్టు దొరకలేదు. ఎక్కడ దొరుకుతుంది? బయలుదేరేముందు ఏడుపులు పెడబొబ్బలేనాయె. ఛీఛీ'' అని లోపలలోనే తిట్టుకుంటున్న సుబ్బారావుదగ్గరకు మాసిన జీనుప్యాంటు, పూల చొక్కా వేసుకున్నవాడొకడు వచ్చి 'టిక్కెట్టు కావాల్నాసార్' అని అడిగేడు.

వీడెవడో ఆపద్బాంధవుడే అనిపించింది సుబ్బారావుకు.

''ఎనిమిదీ నలభై'' అన్నాడు వాడు అటు ఇటు చూస్తూ.

''కాదు ఆరు'' అన్నాడు సుబ్బారావు.

వాడు బిత్తరపోయాడు. ''ఏంది ఆరు?'' అని అడిగేడు వాడు చిరాగ్గా.

''ఇప్పుడు ఆరవ్వొస్తుంటే ఎనిమిదీ నలభై అంటావేం? కావాలంటే చూసుకో'' అంటూ వాచీవున్న చేతిని వాడి ముందుకు చాచేడు సుబ్బారావు.

''క్యా? మజాక్ కర్‌రై క్యా? అఠ్ రూప్యా టికెట్ చాలీస్ రూప్యా'' అన్నాడు వాడు సుబ్బారావు వంక గుర్రుగా చూస్తూ.

అప్పుడు తట్టింది సుబ్బారావుకు వాడు బ్లాకు టిక్కెట్లు అమ్మేవాడని. ఇంకా అక్కడే వుంటే వాడేం చేస్తాడో అని పరుగులాంటి నడకతో అక్కడనుంచి జారుకున్నాడు.

సినిమా చూడకుండా ఇంటికి వెళ్లడం నామోషీ అనిపించింది సుబ్బారావుకు. అయినా చేసేదేం లేదు. కానీ టిక్కెట్టు దొరకలేదంటే పరువుండదు ఇంట్లో. తనను బాధపెడితే ఉసురు తప్పక తగులుతుందని ఓ గంట లెక్చరిస్తుంది మంగతాయారు. చిన్నాడు ''నేను చెప్పలేదూ'' అంటూ కాలరెగరేస్తాడు. మూడు గంటలూ ఎక్కడైనా గడిపి సినిమా వదిలిపెట్టే టైంకి ఇంటికెళ్లి సినిమా చూసొస్తున్నానని చెప్తే సరి అనుకున్నాడు. యాక్టర్స్ ఎవరున్నారని చిన్నాడడిగితే

## పెళ్లి ఈడు

''అదేమిత్రా ఆ గోపీగాడు అస్తమానం వేళ్లు లెక్కపెట్టుకుంటున్నాడేం?''

''ఇరవై ఐదేళ్లు వచ్చాక వాళ్ల నాన్న పెళ్లి చేస్తానన్నాట్ట!''

- సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోస్కల్)



ిపలంటుకుంటాయని వాల్‌పోస్టరుమీదున్న
ుగురైదుగురు య్యాక్టర్ల పేర్లు గుర్తుపెట్టుకుని
టిని మనసులోనే వల్లవేస్తూ బయటకు నడిచాడు.

సరిగ్గా గేటు దగ్గర తగిలేడు సుబ్బారావు వాళ్ల
ఫీలోనే వుంటున్న శేషాద్రి.

''ఏమోయ్ సుబ్బారావు సినిమాకుచ్చావా?''
న్నాడు గారపళ్లు బయటపెట్టి నవ్వుతూ.

మండుకొచ్చింది సుబ్బారావుకు. పుండుమీద
రం రాయడం అంటే ఇదే మరి. లోపల
ట్టుకుంటూనే పైకి మాత్రం ''అబ్బే లేదండీ మీకు
ాగానే నేనుకూడా షికారుకొచ్చాను'' అన్నాడు
ధ్యమైనంత సౌమ్యంగా.

''చూశావా జనం ఎలా తన్నుకు ఛస్తున్నారో.
డుదలైన మొదటి వారమే చూడాలి కాబోలు.
ాసి ఏం బావుకుందామనో పాడు జనం'' అని
ట్టేడు శేషాద్రి.

బాగా కాల్చిన గరిట వీపుమీద పెట్టినట్టయింది
ుబ్బారావుకు. అయినా ''బాగా చెప్పారు.
ురన్నట్టు ఈ జనానికి బుద్ధిలేకుండా పోతోంది''
న్నాడు.

అప్పటికి ఆయన మనసు శాంతించినట్టుంది.
'మరి వస్తానోయ్. ఇదే సినిమా మరో హాల్లో
ఆడుతోందట. అక్కడ ప్రయత్నిస్తాను'' అంటూ
వేగంగా వెళ్లిపోయాడు. నోరు తెరుచుకుని
చూస్తుండిపోయేడు సుబ్బారావు. తేరుకుని మెల్లగా
బయటకు నడిచేడు. తనుకూడా వేరే హాలుకెళ్లి
ప్రయత్నిస్తేనో అనుకున్నాడు. కానీ అది వృధా
ప్రయాస అనిపించి దగ్గర్లో వున్న పార్కుకేసి
అడుగులువేశాడు. పార్కులో ఓ గంట కాలక్షేపం
చేసి మెల్లగా బస్టాపుకు చేరుకున్నాడు. బస్టాపులో
జనం విపరీతంగా ఉన్నారు. బస్సు రావడం ఆలస్యం
'ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్టు'ల లెవల్లో పరుగెత్తి
బస్సులోకి ఎక్కుతున్నారు. ఏ జిమ్నాస్టిక్సో
నేర్చుకుంటే తప్ప బస్సులోకెక్కడం సాధ్యంకాదు
అనిపించింది సుబ్బారావుకు. దిండులో కూరిన
దూదిలా ఆ బస్సుల్లో ప్రయాణం చేయడంకంటే
నడవడమే బెటర్ అనుకుని కాళ్లకు పని కల్పించేడు.

కాళ్లీడ్చుకుంటూ ఇంటికి చేరేసరికి తొమ్మిది
దాటిపోయింది. ముందు గదిలో
కాలుపెడుతుండగానే ''హల్లో బావా'' అంటూ
చెవుల్దాకా నవ్వుతూ పలకరించేడు సుబ్బారావు
బావమరిది వెంకటాద్రి.

''ఏరోయ్. నువ్వెప్పుడు దిగబడ్డావు?''
అన్నాడు సుబ్బారావు మరో కుర్చీలో
కూలబడుతూ.

''మధ్యాహ్నమే వచ్చానుగానీ 'పోటుగాడు
సినిమానించేనా?'' అడిగాడు వెంకటాద్రి ఆత్రంగా.

''అవున్రా. బ్రహ్మాండమైన సినిమా అనుకో.
మంచి ఎంటర్‌టైన్‌మెంట్'' అంటూ నటించేడు
సుబ్బారావు.

''మరి సినిమాహాల్లో ఎక్కడా కనిపించలేదేం
నువ్వు?'' పరీక్షగా చూస్తూ అడిగేడు వెంకటాద్రి.

సుబ్బారావు గుండెకాయ గొంతులోకి
జారింది. ''అంటే నువ్వుకూడా
సినిమాకొచ్చావా?'' అన్నాడు ఎలాగో గొంతు
పెగుల్చుకుని.

''ఒక్క నేనేకాదు. అక్కడ, బబ్లూగాడు,
చిన్నాడు అందరం వచ్చేం. ఆ థియేటర్లో మా
ఊరతనే బుకింగ్ క్లర్కు. ఊరునుంచి వస్తూ
ఆదివారంకదా సినిమా చూడొచ్చని థియేటర్‌కి వెళ్లి
ఐదు టిక్కెట్లు తీసుకొచ్చాను. తీరా ఇంటికి
వచ్చేసరికి నువ్వు ఆల్రెడీ సినిమాకెళ్లావని అక్క
చెప్పింది. అక్కడ కలుసుకోవచ్చులే అని వేం
హాలుకొచ్చేశాం. అంతా వెతికాంకానీ నువ్వు ఆ
జనంలో కనిపించలేదు. మిగిలిన టిక్కెట్ ఎవడికో
అమ్మేశాం. ఇంతకీ ఎక్కడ కూర్చున్నావు నువ్వు?''

అడిగేడు వెంకటాద్రి.

సుబ్బారావుకు ఊపిరి ఆడలేదు. అయినా తేరుకుని ''మీరు ఏ థియేటర్లో చూశారు?'' అని అడిగాడు మెల్లిగా.

''వెంకట్రామాలో'' అన్నాడు వెంకటాద్రి.

''అలా చెప్పు. నేను చూసింది శ్రీనివాసలో ఆ హాలు దగ్గరే మా ఫ్రెండు ఇల్లు. వాడే టిక్కెట్లు తీశాడు'' అన్నాడు సుబ్బారావు. ఆపదలో వచ్చిన అయిడియాకి తన్ను తానే అభినందించుకుంటూ.

''అలా చెప్పు. నిజంగా భలే సినిమా బావా. చిన్నికృష్ణ ఫైట్స్ సూపర్, హీరోయిన్ నటాషా డాన్సు బాగా చేసింది కదూ?'' అన్నాడు వెంకటాద్రి ఉత్సాహంగా. ఇంకా అక్కడే వుంటే దొరికిపోవడం ఖాయం అనుకుని ''సర్లేరా! పద భోజనం చేద్దాం'' అంటూ కుర్చీలోంచి లేచాడు సుబ్బారావు.

''మా భోజనాలు అయిపోయాయి. నువ్వెళ్లి భోంచేసెయ్'' అంటూ వాడు కుర్చీలో జారగిలపడ్డాడు. లోపల వంటిల్లు చక్కబెడుతన్న మంగతాయారు మొహం వెలిగిపోతోంది. సినిమా ప్రభావం అనుకున్నాడు సుబ్బారావు.

''భలే సినిమా కదండీ. చిన్నికృష్ణ డైలాగులన్నీ కంఠతా పట్టేశాడు మన చిన్నాడు. ఓరి నీయమ్మ తస్స చెక్కా పాటకు స్టెప్పులుకూడా భలే వేస్తున్నాడండీ'' అంటూ చిన్నకొడుకు ప్రతిభను మురిసిపోతూ చెప్పింది మంగతాయారు.

''అలాగా హిహిహి'' అంటూ ఓ వెధవ నవ్వు నవ్వేడు సుబ్బారావు.

భోజనం చేస్తున్న సుబ్బారావుకు ముందు గదిలో మంగతాయారు, వెంకటాద్రిల సినిమా చర్చ వినిపిస్తూనే వుంది. అది వింటున్న కొద్దీ అతని కడుపు వుండిపోతోంది. ఎలాగో భోజనం పూర్తయిందనిపించాడు.

ముందుగదిలో చర్చ ఇంకా కొనసాగుతూనే వుంది. తనుకూడా వెళ్లి పార్టిసిపేట్ అయితే దొరికిపోయి దేభ్యం మొహం వేయడం ఖాయం అనుకుని 'నిద్రవస్తోంది' ని వంకపెట్టి మంచంమీదకు చేరాడు.

కళ్లు గట్టిగా మూసుకున్నా నిద్రపట్టి ఏడిస్తేగా! మళ్లీ ఆదివారం వచ్చి ఆ సినిమా చూస్తే తప్ప సుబ్బారావుకు సరిగ్గా నిద్రపట్టదు మరి.

❋

# చంద్ర వ్యాపారం



చంద్రుడిమీదకు మనుషులు ఎప్పుడు వెళ్లేదీ... నాకనవసరం! ఒకవేళ చంద్రగ్రహంమీద వ్యాపారం చేయడమంటూ జరిగితే అలాంటి మొదటివ్యక్తి ఖచ్చితంగా ''బీహారీ''నే అంటున్నాడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్! చరిత్రను చదివితే ఇండియానుంచి విదేశాలకు మొదటిసారిగా వ్యాపారానికి వెళ్లిందికూడా బీహారీయులేననే విషయాన్ని గుర్తుచేస్తూ... యాదవ్‌గారు ఈ మాట అంటున్నారు! **ఆల్ ది బెస్ట్ లల్లూగారూ!**

- జూపిటర్